# నవభూమి

## జిల్లా అనుబంధం

01 డిసెంబర్,2024 ఆదివారం | పేజీలు:11

www.epaper.navabhoomi.in



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న

# ముఖ్యమంత్రి చంద్రబాబు

◆ సీఎంకు స్వాగతం పలికిన అనంతపురం మంత్రులు,ఎమ్మెల్యేలు









**అనంతపురం బ్యూరో నవంబర్ 30 నవభూమి** అనంతపురం జిల్లా బొమ్మనహల్ మండలం నేమకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేమకల్లు హెలీప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అనంతపురం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు మంత్రులు ఘన స్వాగతం పలికారు. శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు నేమకల్లు హెలీప్యాడ్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర ఆర్థిక %�డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత , జౌలి శాఖ మంత్రివర్యులు ఎస్. సవిత, ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ బికే.పార్థసారథి, రాష్ట్ర సెర్ప్ సీఈవో వీర పాండ్యన్ ఐ.ఏ.ఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ విన్నూత్న, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ.అస్మిత్ రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, పుట్టపర్తి శాసనసభ్యులు సింధూర రెడ్డి, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మాజీ జెడ్పీ ఛైర్మన్ పూల నాగరాజు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ అభిమానులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.


## వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు




## మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసిన

# జడ్పిటిసి కుటుంబం




**దెందులూరు నవంబర్ 30 నవభూమి** దెందులూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని రాబోయేది కచ్చితంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అమరావతిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దెందులూరు జడ్పిటిసి నిట్టా లీలా నవకాంతం. వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ నాయకులు నిట్టా గంగరాజు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దళిత సంఘం నాయకులు పెద్దలు సీనియర్ నాయకులు నిట్టా గాంధీ. నిట్టా గోయమ్మ. గంగాధారావు. రామకృష్ణ. పార్శి రత్నం. తదితరులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దెందులూరు నియోజకవర్గం పరిస్థితులను నవకాంతం .గంగరాజు .గాంధీలు వివరించారు. టిడిపి కూటమి నాయకులు పెట్టే ఇబ్బందులకు అక్రమ కేసులకు భయపడవద్దని మీకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డిని శాలువా సోకే పూలదండ తో ఘనంగా జడ్పిటిసి కుటుంబ సభ్యులు జగన్మోహన్ రెడ్డిని సన్మానించారు

# వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు

- ప్రతినెల ముఖ్యమంత్రి మారుమూల గ్రామాలకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నాం
- ప్రజా వేదిక ప్రజాసేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ
- పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం
- మద్యందుకాణాలను తాకట్టుపెట్టి అప్పులు తీసుకొచ్చారు
- జీడిపల్లి , భైరవాణి తిప్ప ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- హంద్రీనీవా ద్వారా ప్రతి చెరువుకు నీరు అందిస్తాం
- ఐదేళ్లలో రూ.పది లక్షల కోట్లు అప్పు














**అనంతపురం నవంబర్ 30 నవభూమిబ్యూరో** వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, గత ఐదు సంవత్సరాల్లో 10 లక్షల కోట్లు అప్పు చేశారని రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని సంక్షేమ పథకాలు కూడా కొంతమందికి అందాయని రాష్ట్రాన్ని మూడుముక్కల చేసిన ఘనత వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం అనంతవరం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలం నేమ కల్లు గ్రామంలో ప్రజా వేదిక ప్రజా సేవ అనే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు తో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ప్రభుత్వ చీఫ్ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, గుమ్మనూరు జయరాం, అమిలినేని సురేంద్రబాబు, పరిటాల సునీతమ్మ, బండారు శ్రావణి శ్రీ, పల్లె సింధూర రెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, అహుడా చైర్మన్ టీ సీ వరుణ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. రాష్ట్ర సే ర్ప్ సీఈవో వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పీ జగదీష్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ షెముషి, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెల ఒక మారుమూల గ్రామానికి స్వయంగా తానే వెళ్లి పింఛన్లు అందించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా శనివారం బొమ్మనహాల్ మండలం నేమ కల్లు గ్రామంలో వృద్ధులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. నెమకల్లు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా, మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. నేమ కల్లు గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామన్నారు. తద్వారా కరెంటు లేకున్నా సోలార్ ప్లాంట్ ద్వారా వచ్చే విద్యుత్ తో ఇంటిలో లైట్లు ఫ్యాన్లతో పాటు మోటార్ బైకుకు, ఏసీకి విద్యుత్ వాడుకునేటట్లు సోలార్ ప్లాంట్ ను ఇంటిపై ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతినెలా రాష్ట్రంలో 66 లక్షల పింఛన్లు ఇవ్వడం జరుగుతోందని కొత్తగా పెన్షన్లు దరఖాస్తు చేసుకునే వారికి కూడా జనవరిలోగా కొత్త పెన్షన్లు అందించడం జరుగుతుందన్నారు. అలాగే రేషన్ కార్డు లేనివారికి కూడా రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. జీడిపల్లి భైరవాని తిప్ప ప్రాజెక్టులను పూర్తి చేసి రాయదుర్గం కళ్యాణ్ దుర్గం ప్రాంతాలలోని చెరువులకు నీరు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి కొళాయిని ఏర్పాటుచేసి సురక్షితమైన తాగునీటిని ప్రభుత్వం త్వరలో అందించడం జరుగుతుందన్నారు. భైరవని తిప్ప ప్రాజెక్టుకు 790 కోట్లు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. తుంగభద్ర ఆధునీకరణ పనులు చేపట్టి రైతులకు నీరు అందించే కార్యక్రమం చేపడతామన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరానికి నీరు అందించడం జరుగుతుందన్నారు. నెమ కల్లు ఉంత కల్లు మధ్య రిజర్వాయర్ను ఏర్పాటుచేసి అందులో ఐదు టీఎంసీ ల నీటి తో నింపడం జరుగుతుందన్నారు. రాయదుర్గం ప్రాంతం ఎడారి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. రాయదుర్గం ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు పరిశ్రమలను ఏర్పాటుచేసి అక్కడే ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నే మ కల్లు ఆంజనేయస్వామి దేవాలయాన్ని మూడు కోట్ల నిధులు కేటాయించి ఆలయాన్ని అద్భుతంగా ఏర్పాటు చేశామన్నారు. అనంతపురం జిల్లాలో నేమా కల్లు, నెట్టికంటి, మురిడి ఆంజనేయ స్వాములు చాలా పేరుగాంచాయని ఈ మూడు ఆంజనేయ స్వాములను ఒకేసారి దర్శనం చేసుకుంటే భక్తులకు ఎంతో మంచి చేకూరుతుందన్నారు. ఈ మూడు ఆంజనేయ స్వాములకు ఒకే రోజు వెళ్లే విధంగా బస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రానికి తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా చేశానని హైదరాబాద్ నగరాన్ని ఒక హైటెక్ సిటీగా మార్చడం జరిగిందన్నారు. అలాగే విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తాను రెండోసారి ముఖ్యమంత్రి అయ్యానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా భారతదేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడి ఆకలి తీర్చాలనే సంకల్పంతో రాష్ట్రంలో ఒకే మారు 198 అన్నా క్యాంటీన్లు ఏర్పాటుచేసి ఇప్పటివరకు ఒక కోటి 20 లక్షల మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ ఒక అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా తాను ఉన్నప్పుడు మహిళలు కట్టెల పొయ్యి వల్ల ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో అప్పుడు దీపం పథకం కింద గ్యాస్ స్టవ్లు, గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతి ఏటా మహిళలకు ఒక్కొక్కరికి మూడు సిలిండర్లు చొప్పున ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు .గత ప్రభుత్వంలో ప్రభుత్వ కార్యాలయాలను కూడా తాకట్టుపెట్టి అప్పులు తీసుకొచ్చారన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టించే దిశగా కూటమి ప్రభుత్వం వెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు









## పెన్షన్‌తో పాటు నవంబర్ నెల బకాయిలు కూడా చెల్లించాం



**కొత్తపేట నవభూమి:** మండలంలో నవంబర్ నెలలో పెన్షన్ తీసుకోని 66 మందికి డిసెంబర్ నెల పెన్షన్‌తో పాటు నవంబర్ నెల బకాయిలు కూడా చెల్లించామని కొత్తపేట ఎంపిడిఓ నరేష్ కుమార్ తెలిపారు.మండలం లో 10382 మంది లబ్ధిదారుల్లో అభయహస్తం - 4, వృద్ధాప్య పింఛన్లు - 33,వికలాంగులు - 8,చేనేత - 1, వితంతు పింఛన్లు -20 మొత్తం 66 మంది వివిధ కారణాల వల్ల నవంబర్ నెలలో పెన్షన్ తీసుకోలేకపోయారని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వారందరికీ రెండు నెలల పెన్షన్ అందజేశామన్నారు. మండలంలో ఏనుగు మహల్ లో రెండునెలల పెన్షన్ ను లబ్ధిదారుడు సూరంపూడి నాగేశ్వరరావు కు ఎంపిడిఓ నరేష్ కుమార్ స్వయంగా అందజేశారు.

## వృద్ధులు వికలాంగుల జీవితాల్లో వెలుగులు

### ఇంటి పెద్దకొడుకుగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**అనంతపురం నవంబర్ 30 నవభూమి** శింగనమల నియోజకవర్గం, బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గౌరయ్య కొట్టాలు కాలనీలో , ఆర్.డి.టి. హై స్కూల్ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు,దివ్యాంగులకు,ఒంటరి మహిళలకు పింఛన్ డబ్బులను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బులు పేదలకు ఇవ్వకుండా వారి సొంత ప్రయోజనాలకు వాడుకున్నారనివిమర్శించారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక నెల తీసుకోకపోతే వచ్చే నెలలో 2 నెలలు కలిపి పింఛన్ డబ్బులు ఇవ్వనున్నారు. అలాగే మూడు నెలల పింఛను కూడా ఒకే దఫా ఇవ్వనున్నారు. ఆ తర్వాత కూడా తీసుకోకపోతే లబ్ధిదారులు తిరిగి దరఖాస్తు చేస్తే, పింఛన్ ను పునరుద్ధరణ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కూటమి నేతలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

## తీరప్రాంతాల్లో పర్యటించిన కొండ్రెడ్డి రంగారెడ్డి



**నెల్లూరు,నవంబర్ 30,(నవభూమి)::** ఫెంగాల్ తీవ్ర తుఫాను నేపథ్యంలో సముద్ర తీర ప్రాంతాలలో. నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించి ఆయా ప్రాంతాల్లోని ప్రజలను స్వయంగా కలుసుకొని,తీవ్ర తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఎవరు కూడా అవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని,ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తీరప్రాంతంలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం..కమనీయం..

# కలలే పండిన సౌభాగ్యం










**ఆదోని,నవంబర్ 30(నవభూమి ప్రతినిధి):** ఆదోని పట్టణంలోని తిరుమలనగర్ శృంగేరి శంకర మఠం లో పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కమనీయం..కలలే పండిన సౌభాగ్యం .. కన్నుల పండువగా జరిగింది. ధర్మకర్త డాక్టర్ శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో అర్చకులు దత్తాత్రేయశర్మ నిర్వహించిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణంను వందలాది భక్తులు తిలకించారు. పార్వతి పరమేశ్వరుల కళ్యాణం హిందూ పురాణాలలో మహత్తరమయినదని దత్తాత్రేయ శర్మ అన్నారు. ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు. ఉగాది పండుగ రోజు పంచాంగం చెప్పిన విధంగా క్రోధి నామ సంవత్సరంలో భార్య భర్తల మధ్య విభేదాలు, విడాకులు, అనారోగ్యం, అధిక రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. కనుకనే లోక కళ్యాణం నిమిత్తం వీటన్నింటి నిర్మూలన కొరకు పార్వతి పరమేశ్వరుల కళ్యాణం నిర్వహించాల్సి వస్తోందని తెలిపారు. మరో విషయాన్ని తెలుపుతూ అల్లుడిని విష్ణు సమానంగా భావించి ప్రతి మామ తన జీవితంలో అల్లుడి కాళ్ళు ఒక్కసారి కడుగుతారని వివరించారు. శివుడు మరియు పార్వతి కలయిక ప్రపంచానికి శివ %-% శక్తి ఏకత్వం సూత్రాన్ని తెలియజేస్తుందన్నారు. పార్వతి భక్తి, త్యాగం భక్తులకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఏది ఏమైనా లోక కళ్యాణం కోసం నిర్వహించే ఏ కార్యక్రమయినా ధర్మాన్ని పాటించి, భక్తితో కూడిన ప్రయత్నాలు ఎల్లప్పుడూ ఫలితమిస్తాయనే భావనను తన సందేశం ద్వారా అర్చకులు దత్తాత్రేయ శర్మ ఉపదేశించారు. కాగా ఈ వేడుకలో పార్వతి వైపు బుద్దారెడ్డి కుటుంబం, శివుడి వైపు రాజారాం కుటుంబం ఆసీనులయ్యారు. పార్వతి ఉత్సవ విగ్రహాన్ని దాతలు వాసుదేవ మహిళా మండలి వారు బహుకరించగా, శివుడి ఉత్సవ విగ్రహాన్ని దాత పాడేగల్ మురళి బహుకరించారు. ఈ వేడుకలను ఏరియా పెద్దలు కరణం విజయశేఖర్‌రావు, సాయి కాలేజి అధ్యాపకులు కరణం రాఘవేంద్రరావు, కరణం సతీష్, రఘురామయ్య, హనుమంతురావు, క్రిష్ణమూర్తి గౌడ్, ఎనమల వెంకటేశ్వర్లు, మేనేజర్ వెంకటేశ్వరరావు, కరణం సుదీంద్రరావు, తదితరులు పాల్గని పర్యవేక్షించారు. వేద మంత్రాల మధ్య కళ్యాణం అనంతరం ఫలమంత్రాక్షితలు భక్తులకు పంచారు. దాదాపు ఆరు వందల మంది భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు.




# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

- ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అంటించుకొనే వ్యాది అంటూ విధ్యార్థినుల ర్యాలి
- ఎయిడ్స్ నివారణకు అవగాహనే ప్రథమ ఆయుధం





**ఎమ్మిగనూరు, నవంబర్ 30 (నవభూమి):** ఎమ్మిగనూరు పట్టణం బాలికల జూనియర్ కళాశాల , బాలికల ఉన్నత పాఠశాల విజయ మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఎయిడ్స్ నివారణ అవగాహన ర్యాలీని డిఎస్పీ ఉపేంద్ర బాబు ఎమ్మిగనూరు మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అనారోగ్య సమస్యల్లో ఎయిడ్స్ మొదటి స్థానంలో ఉందని , ఇది వ్యాపించడానికి పేద , ధనిక , జాతి తో సంభందం లేకుండా కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు , అజాగ్రత్తగా ఇంజక్షన్ నీడిల్స్ వాడటం వలన వస్తుందని , కావున ప్రజలు ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి విషయంలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని , అసురక్షిత లైంగిక సంబంధాల ద్వారా ఎయిడ్స్ వ్యాపిస్తుందని , అది సోకితే శరీరంలో వ్యాది నిరోధక శక్తి క్షీణించి చివరకు మనిషి విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని , దాని వలన కుటుంబాలు రోడ్డున పడతాయని ఆయన చెప్పారు , ఎయిడ్స్ అంటు వ్యాది కాదని , ఇతరుల నుండి అంటించుకొనే వ్యాది అని దాని బారిన పడకుండా ప్రజలు నిత్యం జాగ్రత్తగా ఉండాలని ప్రిన్సిపాల్ విజయరాణి అన్నారు , కళాశాల ఎన్ ఎస్ ఎస్ అధికారి హరి కుమార్ , మహిళా మండలి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులు పట్టణంలో వైఎస్ఆర్ కూడలి నుండి సోమప్ప కూడలి ఇండోర్ స్టేడియం మీదుగా కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి ఎయిడ్స్ బారిన పడవద్దు జీవితం నాశనం చేసుకోవద్దు , ఎయిడ్స్ కు నివారణే ఏకైక మార్గం అని ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసులు , బాలికల ఉన్నత పాఠశాల అధ్యాపక సిబ్బంది , విజయ మహిళా మండలి నిర్వాహకులు ఓంకార ఆచారి , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘంటసాల 102వ జయంతిలో వేలాది మంది పాల్గొని జయప్రదం చేయండి

## ఘంటసాల అభిమాని,గాయకులు నీలకంఠం శ్రీనివాసులు రెడ్డి




**నెల్లూరు,నవంబర్ 30,(నవభూమి)::** ఘంటసాల 102వ జయంతిని పురస్కరించుకొని.. ఆదివారం సాయంత్రం నగరంలోని రేబాల లక్ష్మీ నరసారెడ్డి పుర మందిరం (టౌన్ హాల్)లో ఘంటసాల మధుర సినీ సంగీత విభావరిని నిర్వహిస్తున్నామని.. ఘంటసాల 102వ జయంతిలో ఘంటసాల అభిమానులు,సంగీత ప్రియులు,కళాకారులు,కళాభిమానులు, సింహపురి ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఘంటసాల అభిమాని, గాయకులు నీలకంఠం శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా ప్రముఖ గాయని గాయకులైన సుశీల,జానకి, బాలసుబ్రహ్మణ్యం లాంటి వారి ఆశీస్సులు పొందిన తబలిస్టు శ్రీ ఎం శాంతి కుమార్ ను సన్మానించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం రామచంద్ర రావు,పెంచల రెడ్డి, ప్రసాద్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## ::ఆదాల



**నెల్లూరు,నవంబర్ 30,(నవభూమి)::** ఫెంగాల్ తీవ్ర తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరూ ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రజలందరు తుఫాన్ తీవ్రత పట్ల అవగాహన కలిగి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఎంపీ ఆదాల సూచించారు.తుఫాను సమయంలో తీవ్రమైన పెనుగాలులు ఇచ్చే అవకాశం పిడుగులు పడే ప్రమాదం ఉందన్న అధికారుల హెచ్చరికల నేపథ్యంలో పశువుల కాపరులు, రైతులు, అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రకటనలో తెలియజేశారు.తప్పని పరిస్థితిలో అవసరమైతే తప్ప ఎవరు కూడా బయటికి వెళ్లకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.తీవ్రమైన గాలులు తుఫాను నేపథ్యంలో ఎటువంటి ప్రమాదం సంభవించిన,విపత్కార పరిస్థితులు తలెత్తిన వెంటనే జిల్లా అధికార యంత్రాంగంకు సమాచారం అందించి అవసరమైన సహాయక చర్యలను పొందాలని ప్రజలను కోరారు.జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.

# వైఎస్ఆర్సిపి నియోజకవర్గం ఇంచార్జ్ల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు,నవంబర్ 30,(నవభూమి)::** నెల్లూరు లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో పాటుగా జిల్లాలోని ఇతర నియోజకవర్గాల ఇంచార్జ్ లతో మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు.



## ఇచ్చిన మాటలు కట్టుబడేదే

# తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం

**దెందులూరు నవంబర్ 30 నవభూమి** గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అక్రమాలకు అవినీతికి అడ్డాగా ఉండేదని కానీ తెలుగుదేశం పార్టీ జనసేన కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పథకాల అమలకు కట్టుబడి ఒకరోజు ముందే వాలంటరీ వ్యవస్థ లేక పోయినప్పటికీ ఇళ్లకు తీసుకువచ్చి పెన్షన్ ఇస్తున్న ఘనత తమ టిడిపి ప్రభుత్వానికి చెందుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. దెందులూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరు నాని బాబు అన్నారు. శనివారం దెందులూరు మండలంలోని పలు గ్రామాల్లో వృద్ధాప్య దివ్యాంగు పలు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని వారి ప్రారంభించారు. ఒకటో తేదీకి ముందే 96% దెందులూరు మండలంలో పింఛన్ పంపిణీ పూర్తయిందని మిగిలిన నాలుగు శాతం కూడా సోమవారం అందిస్తామని.ఎవరైనా ఈ నెలలో అందుకోకపోతే ఇచ్చిన హామీ మేరకు మళ్ళీ నెల రెండు నెలల కలిపి ఇచ్చే మంచి ప్రభుత్వమే టిడిపి కూటమి ప్రభుత్వమని మిల్లు బాబు అన్నారు.దెందులూరు మండలం ముఖ్యనాయకులు నియోజక వర్గ ఇన్చార్జ్ గారపాటి కొండయ్య చౌదరి.దెందులూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వర రావు.నియోజవర్గ నాయకులు బొడ్డేటి మోహన్ బాబు యాదవ్.మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ. పెరుగుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి హేమ శ్రీనివాస్. గ్రామ టిడిపి అధ్యక్షులు పావులూరు దశరథరామయ్య. ముమ్మడి మోహనరావు. బీసీ సెల్ మండల అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు



# ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వం

- ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- ఇచ్చిన హామీలను చంద్రబాబు తూచా అమలు



**అనంత పురం నవంబర్ 30 నవభూమి** ఇదిప్రజలసంక్షేమప్రభుత్వమని రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను సగర్వంగా నిర్వహిస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి మాసం నుంచే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి ప్రతినెలా ఒకటో తేదీన పంపిణీ చేస్తున్నామని అన్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ప్రభుత్వం నవంబర్ 30 నే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. అందులో భాగంగా శనివారం పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం కేశాపురం ,మైలసముద్రం ,నారేపల్లి పంచాయతీల్లో , బుక్కపట్నం ఎస్సీ కాలనీలో కొత్తచెరువు లో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజల తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ల పెంపు తో పాటు మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా గత వైసిపి ముఖ్యమంత్రి జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర అధ్వానంగా రోడ్లను కూటమి ప్రభుత్వం బాగు చేయించే కార్యక్రమాన్ని కూడా చేపట్టిందని గుర్తు చేశారు. గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి పంచాయతీల అభివృద్ధికి ఈ ప్రభుత్వం శ్రీకారం చు డుతోందని ఎమ్మెల్యే తెలిపారు. టీడిపి ఎన్నికల మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను దశల వారీగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలన మొత్తం అవినీతి మయం అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు, రంగాలను వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 మాసాల్లోనే రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లులా అమలు చేస్తోందని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవ అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో 195 చెరువులకు నీళ్లు ఇచ్చే కార్యక్రమం అతి త్వరలో అమలు చేయనున్నట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఇందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని కోరారు. కొత్త చెరువు, బుక్క పట్నం లో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు.వారికీ కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు ,బుక్క పట్నం మండలాల ప్రభుత్వ అధికారులు,మండల కన్వీనర్లు రామకృష్ణ ,శ్రీనివాసులు , మల్లి రెడ్డి ,సాలెక్కగారి శ్రీనివాసులు ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వేంపాడు హెచ్ఎం పదవీ విరమణ

**దెందులూరు. నవంబర్ 30 నవభూమి** పెదపాడు మండలం వేంపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునీగా పనిచేయుచున్న కె ఆర్ఎస్ ఎస్ పీ వర్ధిని ఈరోజు పదవీ విరమణ చేశారు.. వేంపాడు పాఠశాలలో పదవి విరమణ సన్మాన సభలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాటి వెంకటరమణ తోట ప్రసాదు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ28 సంవత్సరాల పాటు విశేషమైన సేవలు అందించి,ఉపాధ్యాయ వృత్తిలో అనేక వందల మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, ఉపాధ్యాయ వృత్తిని గౌరవప్రదంగా స్వీకరించి, 28 సంవత్సరాలు వృత్తినే దైవంగా భావించి, తోటి ఉపాధ్యాయులతో సోదర భావంతో మెలిగి, అందరి మన్ననలుపొంది , నేడు పదవి విరమణ చేయుచున్న సందర్భంగా, వారి బావి జీతం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో కలిసి పదవి



విరమణ చేస్తున్న హెచ్ఎం వర్ధిని ఘనంగా సన్మానించారు

# ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వం.. అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం

### మండల ప్రత్యేక అధికారి భీమయ్య



**అద్దంకి నవంబర్ 30 (నవభూమి)** మణికేశ్వరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మండల ప్రత్యేకాధికారి జిల్లా అటవీశాఖ అధికారి ఎల్ భీమయ్య మరియు అద్దంకి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ కట్టుబడి ఇంటి వద్దనే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, సమర్థవంతమైన పరిపాలన నాయకుడు ఉంటే సంక్షేమ పథకాలు అమలు తీరుకు పింఛన్లు పంపిణీ ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. కరిముల్లా మాట్లాడుతూ ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను సగర్వంగా నిర్వహిస్తోందని.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి మాసం నుంచే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి ప్రతినెలా ఒకటో తేదీన పంపిణీ చేస్తున్నామని అన్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ప్రభుత్వం నవంబర్ 30 నే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మస్తాన్ వలి, సంక్షేమ శాఖ అధికారి బుర్ల అంకారావు, స్థానిక తెదేపా నేతలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు,నవంబర్ 30,(నవభూమి)::** నెల్లూరు నగర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ మస్తాన్ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవడంతో నెల్లూరు నగరంలోని కోటమిట్ట షాదీ మంజిల్ లో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై.. పేదలకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ మస్తాన్ అనారోగ్యం నుంచి కోలుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

అబ్దుల్ మస్తాన్ అనారోగ్యం నుంచి కొల్కొన్న వెంటనే పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం.. వారి సేవా గుణానికి నిదర్శమని తెలిపారు.ప్రజలకు మరిన్ని సేవలు అందించే అవకాశం అబ్దుల్ మస్తాన్ కి కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కరిముల్లా,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని,వైసీపీ నాయకులు షేక్ సిద్దిక్, షేక్ మీరా మొహిద్దీన్,షేక్ మున్వర్,అతహార్ భాయ్,షేక్ యస్దానీ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు,అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

### నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు,నవంబర్ 30,(నవభూమి):** :ఫెంగల్ తుపాన్ ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు,అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచించారు.శనివారం సాయంత్రం కలెక్టరు వారి క్యాంపు కార్యాలయం నుంచి భారీ వర్షాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు.ప్రస్తుతం సోమశిలకు ఇన్ఫ్లో,ఔటఫ్లో సమానంగానే ఉన్నాయని,భారీ వర్షాలు కురుస్తున్నందున అన్నమయ్య జిల్లా నుంచి సోమశిల జలాశయానికి వరద ప్రవాహం పెరిగితే పరిస్థితిని బట్టి నీటి విడుదలకు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.పెన్నానది పరివాహక ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రెవెన్యూ అధికారులందరూ ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆత్మకూరు,కావలి, నెల్లూరు ఆర్డీవోలు సోమశిల ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సోమశిల నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తూ తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. సోమశిల ఎస్ఇ,ఈఈలు తమ సిబ్బందిని అందరిని అందుబాటులో ఉంచుకోవాలని, జలాశయంలో నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసిన కంట్రోలు రూమ్‌లు నెల్లూరు కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూంతో సమన్వయం చేసుకుని ప్రజలకు సహాయం అందించాలన్నారు.లోతట్టు ప్రాంతాలు ఎక్కడైనా ముంపుకు గురైతే వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు.తీరప్రాంత గ్రామాలు, పెన్నాపరివాహాక ప్రాంతాల పరిధిలోని అన్ని మండలాల్లో కంట్రోల్ రూంలు రాత్రిపూట కూడా పనిచేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఇప్పటివరకు తుపాను ప్రభావం వలన ఎలాంటి నష్టం వాటిల్లలేదని కలెక్టర్ చెప్పారు.ప్రజలు ఎవ్వరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ టెలీకాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, జిల్లాస్థాయి అధికారులు,ఆర్డీవోలు,సోమశిల ఇంజనీరింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# దెందులూరులో ఒక్కరోజు ముందుగానే జోరున వర్షంలోనూ పింఛన్లు పంపిణీ

**దెందులూరు నవంబర్ 30 నవభూమి** తెలుగుదేశం.జనసేన.బాజాపా కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్ తో పాటు ఒక రోజు ముందుగానే జోరున వర్షంలో సైతం వాలంటరీ వ్యవస్థ లేకపోయినప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం జనసేన భాజపా నాయకులతో కలిసి అధికారులు ఇళ్లకు వెళ్లి దివ్యాంగులు. వృద్ధాప్య అన్ని రకాల పింఛనుదారులకు పింఛన్ అందించే కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. దీనిలో భాగంగా దెందులూరు తో పాటు 17 గ్రామ పంచాయతీల పరిధిలో సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శిలు. ఏఎన్ఎంలు .అంగన్వా డీ టీచర్లు. సిబ్బంది తో కలిసి ఫించన్ లను లబ్దిదారులకు అందజేశారు.



# ఐసిటిసి ఆధ్వర్యంలో హెచ్ఐవి ర్యాలీ




**కొత్తపేట నవభూమి:** కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి దినోత్సవం పురస్కరించుకుని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి ఐ సి టి సి ఆధ్వర్యంలో, అవిడి పి. హెచ్. సి సిబ్బంది తో కలిసి ప్రజలకు అవగాహన కలిగించేలా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్పపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గన్నవరపు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి అనేది మొట్టమొదటిగా 1981లో గుర్తించారని, నాటి పరిస్థితుల్లో ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన లేకపోవడం, తగు జాగ్రత్తలు తీసుకుపోవడం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఆ తర్వాత యాంటీ రిట్రో వైరల్ థెరపి, ఎ. ర్. టి మందులు హెచ్ఐవి వైరస్ సోకిన వ్యక్తులకు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు. ఈ మందులు వాడిన వ్యక్తులకు వ్యాధి తీవ్రత తగ్గడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరబాబు, హెడ్ నర్స్ దేవి జనని,ఐ సి టి సి కౌన్సిలర్ మెల్లం దుర్గాప్రసాద్ ఐ సి టి సి ల్యాబ్ టెక్నీషియన్ అడబాల వెంకటరత్నం, వి. సద్గున రావు, సాయి శ్రీ, మమత,ఆసుపత్రి సిబ్బంది, మరియు ,కొత్తపేట 1,3,4 ఆశాలు పాల్గొన్నారు

# ఫెంగల్ తుపాన్ నేపథ్యంలో నిరంతర పర్యవేక్షణలో ఆత్మకూరు

### ఆర్డిఓ పావని



**ఆత్మకూరు,నవంబర్ 30,(నవభూమి)::** ఫెంగల్ తుపాన్ ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో అధికారులను అప్రమత్తం చేస్తూ నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఆత్మకూరు ఆర్డీవో బి పావని తెలిపారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తుఫాన్ నేపథ్యంలో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులను అప్రమత్తం చేస్తున్నామని ఆర్డిఓ తెలియజేశారు.అలాగే ప్రతి మండలంలోని అన్ని తాసిల్దార్ కార్యాలయాల్లో, ఆత్మకూరులో మున్సిపల్ కార్యాలయం,ఆర్డీవో కార్యాలయంలో ఫెంగల్ తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఆర్డీవో తెలిపారు.పెన్నా పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని లోతట్టు ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి తుఫాన్ షెల్టర్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ప్రజలు కూడా ఈ భారీ వర్షం కారణంగా అప్రమత్తంగా ఉంటూ పరిసరాలను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ జాగ్రత్తగా ఉండాలని,అవసరమైతే వెంటనే రెవెన్యూ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.తుఫాన్ ప్రభావం తగ్గే వరకు రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల్లోనే ఉంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు.డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని ఎవరు కూడా ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆర్డిఓ బి.పావని తెలిపారు.

## వైజాగ్‌లో నూతన హంగులతో హెూటల్ (అశోక్)ఏ ప్రారంభం





**దెందులూరు నవంబర్ 30 నవభూమి** పెరుగుతున్న టెక్నాలజీ అనుగుణంగా నూతన హంగులతో అందర్నీ ఆకర్షించే విధంగా అత్యాధునిక టెక్నాలజీతో వైజాగ్ పరిసర ప్రాంతాల్లో ని దువ్వాడ రైల్వే స్టేషన్ దగ్గరలోని స్టీల్ ప్లాంట్ సమీపంలో హెూటర్ అశోక్ ఏ హెూటల్ ను నూతనంగా ప్రారంభించామాని హెూటర్ అశోక్ ఏ హెూటల్ అధినేత. బీసీ సంఘం రాష్ట్ర నాయకులు. గౌడ సంక్షేమ సంఘం పూర్వ రాష్ట్ర అధ్యక్షులు చలమోలు అశోక్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు చలమోల అశోక్ గౌడ్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు.. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు,నవంబర్ 30,(నవభూమి):** :ఫెంగల్ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో కోవూరు నియోజకవర్గం ప్రజలు, అధికారులు అప్రమత్తంగా వుండాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు.లోతట్టు ప్రాంతాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.కృష్ణపట్నం ఓడరేవులో 6వ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేసి వున్న నేపథ్యంలో ఇందుకూరుపేట,విడవలూరు మండలాలలోని మత్యకారులు వేటకు వెళ్లొద్దని కోరారు.రైతు సోదరులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు గ్రామ సచివాలయ సిబ్బందితో సమన్వయంతో చేసుకుంటూ లోతట్టు ప్రాంతాలలోని చెరువులు, ప్రధాన కెనాల్స్ పటిష్టత పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అధికారులందరు మండల సహాయక కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో వుండాలని ఆదేశించారు.అవసరమైతే సహాయక కార్యక్రమాలలో పాల్గొనేందుకై స్థానిక తెలుగుదేశం నాయకులు సన్నద్ధంగా కావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు.

## దారుణం

**పశ్చిమ గోదావరి:నవభూమి** ప్రేమ పేరుతో యువతులపై ప్రేమోన్మాదులు యాసిడ్ దాడులకు పాల్పడుతుంటారు. ప్రేమ, పెళ్లికి ఒప్పుకోలేదని యాసిడ్ దాడులు చేస్తూ మహిళల జీవితాలను నాశనం చేస్తుంటారు. ఇలాంటి ఘటనలను మనం కోకొల్లలుగా చూసుంటాం. అయితే ప.గో.జిల్లా పాలకోడేరులో ఈసారి విచిత్రమైన ఘటన చోటు చేసుకుంది. ఓ యువకుడిపై యువతి యాసిడ్‌తో దాడికి పాల్పడింది. తృటిలో తప్పించుకున్న బాధితుడు రక్షణ కల్పించాలంటూ పోలీసులను ఆశ్రయించాడు. కాగా, ఈ వార్త సంచలనంగా మారింది.జయకృష్ణ అనే వ్యక్తి భీమవరంలోని ఓ బట్టల దుకాణంలో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి విజయవాడకు చెందిన రేష్మ అనే యువతితో పరిచయం ఏర్పడింది.

### సౌత్‌సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్‌గా ముమ్మడి సక్కుకుమారి

# దంపతులకు ఘనం సన్మానం

◆ జిల్లా యాదవ్ సంఘం అధ్యక్షులు చింతయ్య



**దెందులూరు నవంబర్ 30 నవభూమి** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో యాదవ్ ల అభివృద్ధి. సంక్షేమానికి కృషి చేస్తానని జిల్లా యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముమ్మడి చింతయ్య యాదవ్.సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ గా నూతనంగా ఎంపికైన దెందులూరు మండలం చల్ల చింతలపూడి యాదవ్ ల పేట కు చెందిన దెందులూరు మాజీ జడ్పిటిసి సభ్యురాలు ముమ్మడి సక్కు కుమారి దంపతులు అన్నారు . ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా యాదవ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఉన్న ముమ్మడి చింతయ్య యాదవ్ సతీమణి ముమ్మడి సక్కు కుమారిని రైల్వే బోర్డు డైరెక్టర్ గా ఎంపిక చేయడం మన యాదవుల కు దక్కినా అరుదైన గౌరవం లభించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ .



బీసీ సంఘం నాయకులు దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్ .బీసీ సెల్ మండల అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు. అన్నారు .మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ గ్రామ మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు.తో పాటు యాదవ్ సంఘం నాయకులు తదితరులు సక్కు కుమారి చింతయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. యాదవ సంఘం నాయకులు టిడిపి అభిమానులు జనసేన భాజపా నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

### విద్యార్థులకు మంచి మధ్యాహ్న భోజనం అందించి

# మంచి పేరు తెచ్చుకోవాలి

### టిడిపి మండల అధ్యక్షుడు మాగంటి

**దెందులూరు నవంబర్ 30 నవభూమి** టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య వ్యవస్థలో మంచి మార్పులు తీసుకురావడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోనూ అంగనవాడి కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యత. పరిశుభ్రతతో మంచి ఆహారం పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు నాణ్యతతో మంచి విద్యార్థులకు చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు మంచి ఆహారాన్ని నిర్వాహకులు అందించి మంచి పేరు తీసుకురావాలని గోపన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్ దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరు నాని. గ్రామ తెలుగుదేశం పార్టీ గోపన్నపాలెం అధ్యక్షులు చింతా సుబ్బారావు. బూత్ ఇంచార్జ్ మారగాని సత్యనారాయణ. టిడిపి నేతలతో కలిసి గోపన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని దగ్గరుండి పరిశీలించారు. విద్యార్థులను భోజనం రుచిగా ఉందా ఏవిధంగా ఉంది అని విద్యార్థులు వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మిల్లు బాబు మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన మంచి పౌష్టికాహారాన్ని అందించి మధ్యాహ్న భోజన నిర్వహకులు. అంగన్వాడి టీచర్లు మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు మధ్యాహ్న భోజనాన్ని ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అప్పుడప్పుడు పరిశీలించాలని అన్నారు. ఆయన





వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఏనుగు కేబుల్ శీను. బజారు గణేషు. తెలుగు యువత నాయకుడు బొర్రా చందు. జనసేన నేత గోపన్నపాలెం మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు. టిడిపి నాయకులు ఉన్నారు

## పావగడలో శనీశ్వర ఆలయంలో ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి ప్రత్యేక పూజలు



**అనంతపురం నవంబర్ 30 నవభూమి** కర్ణాటక రాష్ట్రంలోని పావగడ లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శనీశ్వర దేవాలయం లో శనీశ్వర స్వామికి శనివారం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తో పాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని . దోషాలు తొలగి అందరికీ మంచిని ప్రసాదించాలని దేవుణ్ణి కోరుకున్నారు. శనీశ్వర ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ఆలయ అధికారులు ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యేకి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు .అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ఆలయ అధికారులు శాలువాతో సన్మానించి సత్కరించారు. మాజీ మంత్రి తోపాటు పీఏ ముద్దుపాటీ లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ



**అనంతపురం నవంబర్ 30 నవభూమి** నగరంలోని 36 డివిజన్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తలారి ఆదినారాయణ ఆధ్వర్యంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను వృద్ధులకు, వికలాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా తలారి ఆదినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 3000 పెన్షన్ను 4000 రూపాయలకు పెంచి వృద్ధులకు, ఒంటరి మహిళలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. వికలాంగులకు గతంలో 3000 పెన్షన్ ను 6000 రూపాయల నుంచి వికలాంగులకు ఆసరాగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజారావు, టిడిపి నాయకులు సుధాకర్ నాయుడు పాల్గొన్నారు.

## కారు- ద్విచక్ర వాహనం ఢీ...ఒకరు మృతి



**ఎమ్మిగనూరు, నవంబర్ 30 (నవభూమి):** కారు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో యువకుడు మృతి చెందాడు.నందవరం మండల పరిధిలో ముగతి గ్రామ సమీపములో వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఎమ్మిగనూరు వైపు నుండి వెళ్తున్న ఏపీ04 బిటి 5040 ద్విచక్ర వాహనాన్ని మంత్రాలయం వైపు నుండి ఎమ్మిగనూరు వైపు వస్తున్న ఇన్నోవా కెఏ 05యం ఎఏ 0419 గల కార్ ఢీ కొట్టడంతో మంత్రాలయం మండలం సుంకేసుల గ్రామానికి చెందిన బలిజ పెద్ద రంగస్వామి కి తీవ్ర గాయాలయ్యాయి. ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షలు చేసి మరణించినట్లు తెలిపారు. నందవరం ఎస్సై శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

### పీవీకేకే ఐటీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

# విద్యార్థులకు ఉద్యోగాలు




**అనంత పురం నవంబర్ 30 నవభూమి** నగరం లోని రుద్రం పేట, పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, అనంతపురం యొక్క ఐదు మంది ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు చెన్నై లో గతవారం జరిగిన ప్రాంగణ నియామకాలలో ఎంపికయ్యారు. నేడు నియామక పత్రాలు వచ్చాయి..ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ "చెన్నై కు చెందిన ప్రఖ్యాత ఎలక్ట్రానిక్ వస్తు తయారీ సంస్థ అయిన శ్రీ అభిరామి ఇంజనీరింగ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో జరిగిన ప్రాంగణ నియామకాలలో పీవీకేకే ఈఈ ఈ ఈ విభాగం చివరి సంవత్సరం చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. చెన్నై కేంద్రంగా 1992లో స్థాపించబడిన శ్రీ అభిరామి ఇంజనీరింగ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ విద్యుత్ మోటార్లు, జనరేటర్లు , ట్రాన్స్‌ఫార్మర్ల రీ-మాన్యుఫ్యాక్చరింగ్‌లో ప్రతిష్ఠాత్మక సంస్థగా నిలిచింది. సంస్థ తన ప్రావీణ్యాన్ని విస్తరించి, శ్రీ అభిరామి ఎలక్ట్రికల్ ఇంజనీర్లు అనే పేరుతో ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డ్స్ తయారీలోనూ అద్వితీయంగా రాణిస్తోంది. 500 మందికి పైగా ఉద్యోగులతో 20కి పైగా కేంద్రాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ, దేశీయ , అంతర్జాతీయ మార్కెట్లకు సేవలందిస్తోంది. సంస్థలో నేబల్ (%చీూదీూ%) అనుమతి పొందిన ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ టెస్టింగ్ లాబొరేటరీ ఉండటం, వారి నాణ్యతా ప్రమాణాలకు చాటి చెప్పే ఉదాహరణ.ఈ ప్రముఖ సంస్థ, తాజాగా పీవీకేకే ఇంజనీరింగ్ కాలేజ్, అనంతపురం కు చెందిన విద్యార్థులను ఎంపిక చేయడం గర్వకారణంగా ఉంది. ఫైనల్ ఇయర్ ఈ ఈ ఈ విభాగం విద్యార్థులలో నుంచి కింది అభ్యర్థులు ఎంపికయ్యారు1. వసీం అక్బర్ చిగిరి2. జస్వంత్ కుమార్ బస్తా3. సతీష్ బాబు పెర్మి4. రాజేష్ అల్లెల5. శ్రీ కాంత మురిమి విద్యార్థుల ప్రతిభకు తగిన గుర్తింపు లభించడంతో పాటు, వారు తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు మంచి అవకాశం పొందారు. పీవీకేకే ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థుల విద్యా ప్రమాణాలకు ఇది గౌరవప్రదమైన సందర్భం. విద్యార్థులు తమకున్న సాంకేతిక నైపుణ్యాలతో శ్రీ అభిరామి ఇంజనీరింగ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో చేరడం, ఇరు పక్షాలకు గొప్ప ముందడుగు." అని తెలిపారు.పీవీకేకే ఇంజనీరింగ్ కాలేజ్ వారి విద్యార్థుల , అధ్యాపకుల ఈ ఘన విజయం పట్ల కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె కిషోర్, ప్రత్యేకాధికారి ప్రో.శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ బాబు, ఈ ఈ ఈ విభాగాధిపతి మహేష్, ఏ ఓ డా.మనోహర్ రెడ్డి, ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి. ప్రశాంత్ కుమార్ తదితరులు తమ అభినందనలు తెలియజేశారు.

# సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**బాపట్ల నవభూమి :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ కవాతు మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి,జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా అదనపు ఎస్పీ టిపి విఠలేశ్వర్ కలిసి శనివారం పరిశీలించారు.హెలీప్యాడ్ నుంచి సీఏం హాజరయ్యే కార్యక్రమం వేదిక వరకు కాన్వాయ్ వెళ్లే మార్గాన్ని పరిశీలించారు.ఉన్నత పాఠశాల వెనుకవైపు ఉన్న సమీకృత గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మార్గంలో ఉన్న వసతి గృహాన్ని పరిశీలించే అవకాశం ఉందని అధికారులకు తెలిపారు.విద్యార్థినీల వసతి సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.వంటగది,మరుగుదొడ్లు,తదితరవైనవన్ని ఆయన పరిశీలించారు.వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.విద్యార్థినీలు ఉండే ప్రతి గదిలో ఫ్యాన్లు,లైట్లు తప్పనిసరిగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.వసతి గృహ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు.తదుపరి మున్సిపల్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కొరకు ప్రాంగణాన్ని సిద్ధం చేయాలన్నారు.పాఠశాలలో తరగతి గదులు,వంటగది,మరుగుదొడ్లలను పరిశీలించారు.అనంతరం అధికారులతో పాఠశాలలోనే సమీక్ష నిర్వహించారు.విద్యార్థుల సమగ్ర ప్రగతి పత్రాలపై తల్లిదండ్రులతో నిర్వహించే చర్చా కార్యక్రమం విద్యార్థులకు ప్రయోజనకరం అయ్యేలా చూడాలని కలెక్టర్ అన్నారు.పాఠశాలలో ప్రస్తుతం 919 మంది విద్యార్థులు ఉండగా వారందరి తల్లిదండ్రులకు ఆహ్వానం పంపాలన్నారు.అలాగే డిజిటల్ ఆహ్వానం ప్రత్యేకంగా తయారుచేసి వారి ఫోన్‌లకు పంపాలన్నారు. పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు.ముఖ్యమంత్రి హాజరయ్యే కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులే యాంకరింగ్ చేపట్టేలా చైతన్య పరచాలన్నారు. పాఠశాల అంతా పూలతో సుందరీకరణ చేపట్టాలన్నారు.పాఠశాలలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు.పోలీస్ కవాతు మైదానం నుంచి

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి

మున్సిపల్ ఉన్నత పాఠశాల వరకు పటిష్టమైన భద్రత కల్పించాలన్నారు.ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలను గంటల తరబడి నిలిపివేయడం వంటి చర్యలు తీసుకోరాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,డీఈవో పురుషోత్తం,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పేదలందరికీ ఇంటి నివేశ స్థలాలు ఇవ్వాలి

### బి.కే.యం.యు జిల్లా కార్యదర్శి జల్ది భాగ్య శ్రీధర్



**బాపట్ల నవభూమి – :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, గ్రామాలలోని పేదలకు మూడు సెంట్లు,పట్టణాలలోని రెండు సెంట్లు చొప్పున ఇంటి నివేశ స్థలాలు ఇచ్చి,పక్కా ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(బికేయంయు) జిల్లా కార్యదర్శి జల్ది భాగ్య శ్రీధర్ పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలకు స్థలాలు చూపాలనే డిమాండ్స్ మీద,భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితుల పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సామూహిక అర్జీల సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణానికి చెందిన 3వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ 70 మంది ఇంటినివేశ స్థల దరఖాస్తులను పూర్తి చేశారు.సిపిఐ ఇచ్చిన పిలుపుకు పట్టణ ప్రజలు భారీగా స్పందించడం విశేషం అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జల్ది భాగ్య శ్రీధర్,సిపిఐ పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇంటి పట్టాలకు స్థలాలు చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పేదలకు ఇంటి స్థలాలు దక్కేంత వరకు సిపిఐ పార్టీ అండగా ఉండి పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్,మహిళ సమైక్య జిల్లా కన్వీనర్ రత్నకుమారి,సిపిఐ పార్టీ నాయకుడు ఆట్ల పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే అడిగి సభ్యత్వాలు తీసుకుంటూ ఉండటం సంతోషంగా ఉంది

### మంత్రి పొంగూరు నారాయణ

**నెల్లూరు,నవంబర్ 30,(నవభూమి)::**తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తారని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని డివిజన్ అధ్యక్షులతో మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.మొదట డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. డివిజన్ల వారీగా ఉన్న సమస్యలను తెలుసుకున్నారు.నెల్లూరును స్మార్ట్ సిటీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అధ్యక్షులతో చర్చించారు.ప్రజలే అడిగి మరీ సభ్యత్వాలు చేయించుకుంటున్నారని మంత్రి నారాయణ వెల్లడించారు.సభ్యత్వాలు తీసుకోవడం ద్వారా కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఏమైనా ప్రమాదం జరిగితే.. పార్టీ తరపున భీమా వర్తిస్తుందని వెల్లడించారు.. సభ్యత్వాల్లో స్పీడ్ పెంచాలని ఆయన సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ మాది జెడ్పిటిసి విజేత రెడ్డి,నగర అధ్యక్షుడు మామిడాల మధు,వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి,ముఖ్యనేతలు హాజరయ్యారు.





# మెకానిక్ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా :గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**మెకానిక్ సోదరుల కృతజ్ఞతపూర్వక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాముఏపీ ఎస్‌డబ్ల్యూసి చైర్మన్ రావి**









**గుడివాడ నవంబర్ 30:** రాష్ట్రంలో మెకానిక్ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఏపీ మెకానిక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కృతజ్ఞతపూర్వక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో మెకానిక్ సోదరులు పాల్గొన్నారు. సుదీర్ఘ కాలంగా మెకానిక్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఏపీ మెకానిక్ యూనియన్ నాయకులు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడారు..మా కుటుంబంలో మా బాబాయ్ మెకానిక్ వృత్తి చేసేవారని.. ఆ వృత్తి ద్వారానే మా కుటుంబం ఆధారపడి జీవించేదనీ ఎమ్మెల్యే రాము అన్నారు. చదువుకుంటున్న సమయంలో వేసవి సెలవుల్లో తాను కూడా బాబాయ్ షెడ్డులో మెకానిక్ పనిచేస్తూ ఉండే వాడినని ఆయన పేర్కొన్నారు. మెకానిక్ సోదరుల కష్టాలు..వారి కుటుంబ పరిస్థితులపై నాకు అవగాహన ఉందనీ ఎమ్మెల్యే రాము అన్నారు.మెకానిక్ సోదరుల సమస్యలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని మెకానిక్ సోదరులకు ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. సమస్యలపై మెకానిక్ సోదరులు నన్ను కలిసిన రోజు వారి జీవితాలు కళ్ళకు కట్టినట్లు కనిపించాయన్నారు..ఇదే స్ఫూర్తితో మెకానిక్ సోదరులందరూ కలిసికట్టుగా ముందుకు వెళితే.. కార్పొరేషన్ కూడా సాధించుకోవచ్చని రాము అన్నారు. ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మెకానిక్ సోదరులకు మేలు చేసే దిశగా తామంతా కృషి చేస్తామని పేర్కొన్నారు. సోదరుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని రావి హామీ ఇచ్చారు. అనంతరం మెకానిక్ సోదరుల సమస్యలపై.. ఎమ్మెల్యే రాముకు యూనియన్ నాయకులకు వినతిపత్రం అందజేశారు. ఆదివారం పుట్టినరోజు సందర్భంగా యూనియన్ నాయకులు ఏర్పాటుచేసిన కేక్ ఎమ్మెల్యే రాము కట్ చేశారు. ఈ సందర్భంగా నోట్ పుస్తకాలు, విద్యార్థుల స్టడీ మెటీరియల్తో యూనియన్ నాయకులు ఎమ్మెల్యే రామును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐలా చైర్మన్ లింగం ప్రసాద్, టిడిపి నాయకులు సయ్యద్ గఫార్, చేకూరు జగన్మోహన్రావు,ఆంధ్రప్రదేశ్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నభి గోరి, కృష్ణాజిల్లా అధ్యక్షుడు ఎండి. అక్బర్ బాషా,





కార్యదర్శి వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు అంకాల సుబ్బారావు, నాగేశ్వరరావు, అన్సారి, దినేష్, పి మధు, డానియల్, శ్రీనివాసరావు, ఫణి, బంటుమల్లి నాయకులు అహ్మద్ బాజీ, పెడన నాయకులు షేక్ జానీ, ముదినెపల్లి నాయకులు నాగరాజు, కలుదుండి నాయకులు ప్రసాద్, గుడ్లవల్లేరు నాయకులు రవి, గన్నవరం నాయకులు వీ.రవికుమార్, పామర్రు నాయకులు పి. రామాంజనేయులు, ఉయ్యూరు నాయకులు ఎం. జగన్నాథం, గుడివాడ నాయకుల సింహాచలం, జోజి బాబు, కృష్ణాజిల్లా పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన మెకానిక్ వర్కర్స్ పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

**బాపట్ల నవభూమి:** కళాశాల పూర్వ విద్యార్థులు తాము విద్యనభ్యసించిన కళాశాల పట్ల గౌరవాభిమానాలు కలిగిఉండటమే కాక ప్రస్తుత విద్యార్థులపట్ల బాధ్యత వహించి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి తెలిపారు.1974 బ్యాచ్ వ్యవసాయ విద్యార్థుల సౌజన్యంతో వ్యవసాయ కళాశాలలో నిర్వహించబడిన ఉచిత కంటి పరీక్ష శిబిరంలో ఆమె మాట్లాడుతూ పెదకాకాని గుంటూరులోని శంకర్ ఐ హాస్పిటల్ వైద్య సిబ్బందిచే కళాశాల విద్యార్థులకు,బోధన,బోధనేతర సిబ్బందికి కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించబడ్డాయని తెలిపారు.కంటి పరీక్షలు నిర్వహించిన కంటి వైద్య నిపుణులు డాక్టర్ అబోలి శరీరావయవాల్లో కన్ను అత్యంత ప్రధానమైనదని, అప్రమత్తంగా ఉండాలన్నారు.దృష్టి దోషం కలగకుండా ఉండేందుకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు.సెల్ ఫోన్ల ద్వారా వెలువడే అతినీల లోహిత కిరణాల ద్వారా దుష్పరిణామాలు సంభవిస్తాయని వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు.జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో 700 మందికిపైగా కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో ఆసుపత్రి మేనేజర్ ఎల్.శ్రీనివాస రావు,ముగ్గురు టెక్నిషియన్లు,11 మంది పేరా మెడికల్ సిబ్బంది ఎన్.ఎస్.ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఛార్జీల పెంపును వెంటనే ఉప సంహరించు కోవాలి:సిపిఎం



**మాడుగుల నవంబర్ 30 నవభూమి** రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో విద్యుత్ ఛార్జీల పెంపుకు ఇ ఆర్ సి ఓకే చెప్పిందని తెలిపారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి రూ.9,412 కోట్ల ఇంధన సర్దుబాటు ఛార్జీలను వసూలు చేయాలని ఆదేశించిందని అన్నారు. ఇది అత్యంత దుర్మార్గపు అలోచన అని దుయ్యబట్టారు.యూనిట్ కు 92 పైసల చొప్పున రేపటి నుంచి వసూలు చేయాలని నిర్ణించిందని తెలిపారు.దాదాపు రూ.7,912 కోట్లు ప్రజలపై భారం మోపనుందని తెలిపారు. సూపర్ సిక్స్ హమిలతో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వ ఇలా ప్రజలును నమ్మించి మోసం చేయడం అన్యాయమన్నారు.మద్యం ధర తగ్గించి నట్లు పోజులు కొట్టిన ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం ప్రజలు పై బారాలు వేయడం సిగ్గు చేటన్నారు.మంచి నూనె పప్పు వెళ్ళుళ్ళి, కంది పప్పుతో పాటు అన్ని రకాల నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి పోయాయని తెలిపారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర , కూలీలకు కూలీ రేట్లు మాత్రం పెరగలెదన్నారు.ఇప్పటికే స్మార్ట్ మీటర్లు బిగింపును వేగవంతం చేసిందని తెలిపారు. ఒక మీటరు రేటు పదిహేను వేలు నుండి ముప్పై వేలు రూపాయలు ఖర్చుతో అదాని కంపెనీకి అప్పగించిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ మీటర్లు సెల్ పోన్ టివి డిస్ మాదిరిగా రిచార్జి చేసు కోవడం తో పాటు, మీటరు ఖరీదు బిల్లుతో వాయిదా పద్దతిలో కట్ట వలసి ఉంటుందని తెలిపారు.విద్యుత్ చార్జీలు పెరగడం వలన విద్యుత్ పై తయారు అయ్యే ప్రతి వస్తువు ధరలు పెరుగుతాయని ప్రజలపై మరింత ధరలు బారాలు పడతాయని తెలిపారు.వెంటనే పెంచిన విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోక పోతే ప్రజలు ఆగ్రహానికి గురికాక తప్పదని వెంకన్న హెచ్చరించారు.


# పెదపాడులో కనులు పండుగగా అయ్యప్ప ఇడుములు కార్యక్రమం



**దెందులూరు నవంబర్ 30 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లోని పెదపాడు మండలం పెదపాడు గ్రామంలో 45 రోజులపాటు అయ్యప్ప మాల ధరించి కటోర దీక్షతో దీక్ష పూర్తి చేసి ఇరుముడి శబరిమలకు భక్తులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. గురుస్వాములతోపాటు పెదపాడు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అయ్యప్ప మాలదారుడు బొంతాడ శ్రీనివాస్ అయ్యప్ప దీక్ష ముగింపు చేసి సంప్రదాయబద్ధంగా స్వాములతో ఆలయం వద్ద స్వాములతో కలిసి ఇరుముడు కార్యక్రమం నిర్వహించి శబరిమల బయలుదేరి వెళ్లారు. ఆయనతో పాటు అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు

# బాధితా కుటుంబానికి ఎమ్మార్పియస్ నాయకుల పరామర్శ

**కౌతాళం, నవంబర్ 30(నవభూమి న్యూస్):** మండల కేంద్రమైన కౌతాళంలోని ఇంద్ర నగర్ లో హరిజన అంజి అనే వ్యక్తి హఠాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు ఆ కుటుంబాని పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి మనోధైర్యాన్ని ఇచారు. కౌతాళం ఎమ్మార్పీఎస్ తరపున ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, కౌతాళం టౌన్ అధ్యక్షులు ఎస్ ఆనంద్, ఉపాధ్యక్షులు ఉలిగయ్య, అధికార ప్రతినిధి శివకుమార్, ట్రెజరర్ రేవన్న, సహాయ కార్యదర్శి ఆనంద్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నా..

# సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

- ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ సహకారంతో ప్రగతి సాధిస్తాం
- 9,49వ డివిజన్లలో పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం నవంబర్ 30 నవభూమి** రాష్ట్ర ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం మాది అని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇవాళ ఉదయం ఆయన నగరంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 9, 49వ డివిజన్లలో స్వయంగా ఆయన ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, నగర కమిషనర్ నాగరాజు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పింఛన్లు తీసుకుంటున్న ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు చెబుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యానించారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన మొదటి ఐదు హామీల మీద ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకం చేశారన్నారు. అందులో పింఛన్ల పెంపు గతంలో మూడు నెలలతో కలిపి 7వేలు అందించామని గుర్తు చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం 6 గంటలకే ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం మాటలకు మాత్రమే పరిమితమైందని.. తాము ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకారంతో ఇచ్చిన హామీల్ని నెరవేరుస్తూ.. అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ ఇంచార్జ్ సుంకన్న, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ మేయర్ స్వరూప, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, కార్పొరేటర్ శాంతి సుధ, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ స్టేట్ డైరెక్టర్ కడియాల కొండన్న, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, మాజీ కార్పొరేటర్లు సరిపూటి రమణ, గుర్రం నాగభూషణం, పావురాల శేఖర్, భూలక్ష్మి, క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరప్ప, మహిళ నాయకురాలు కంఠాదేవి, చరిత, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, ఎద్దుల రాజేష్, ఓంకార్ రెడ్డి, సాకే వెంకటేశులు, కృష్ణం రఘు, తాటి మధు, అంజి, సిరిషల రాంబాబు, సంజీవరాయుడు, రామసుబ్బయ్య, బోయ పవన్, చిరంజీవి, ముబారక్, నాగరాజు, రజక వెంకటేసులు, హనీఫ్, రమేష్ బాబు, మహేంద్ర, పరిదాబేగం, హరికృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసి..రాష్ట్రంలోనే

# మోడల్ నగరంగా తీర్చిదిద్దుతాం

**నెల్లూరు,నవంబర్ 30,(నవభూమి)::**పన్నుల ద్వారా ప్రజలు చెల్లించే ప్రతి పైసాను తిరిగి ప్రజల మౌలిక అవసరాల కోసమే వినియోగిస్తామని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.నెల్లూరు నగరపాలక సంస్థ కార్యకలాపాలపై కార్యాలయ ఆవరణలో మంత్రి నారాయణ,కమిషనర్ సూర్య తేజతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ వివిధ రూపాల్లో పన్నుల వసూలు కొరకు ప్రజలను ఇబ్బంది పెట్టరాదని,అభివృద్ధికి పన్నుల వసూళ్లు అవసరమనే విషయాన్ని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.రాష్ట్రం లోని నగరాలు,పట్టణాల్లోని ప్రజలు పన్నుల ద్వారా చెల్లించే ప్రతి పైసాను తిరిగి వారి మౌలిక అవసరాల కోసమే వినియోగిస్తామన్నారు. అప్పుడే అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని, నిజమైన ప్రజాసేవకి అర్థం ఇదేనన్నారు. అదేవిధంగా లేఅవుట్లు,బిల్డింగ్ లకు మున్సిపల్ అనుమతుల నిబంధనలను సరళతరం చేస్తున్నామని,వాటిని కచ్చితంగా పాటించాలన్నారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పెండింగ్లో ఉన్న బిల్డింగ్ అనుమతులను పరిష్కరించాలన్నారు. నెల్లూరు నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మోడల్ నగరంగా తీర్చిదిద్దుతామన్నారు.నగరంలోని అన్ని పార్కులను అందంగా తీర్చిదిద్దుతామని, ఇప్పటికే 37 పార్కులకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళిక అమలులో ఉందన్నారు.అలాగే నగర వీధుల్లో విచ్చలవిడిగా తిరిగే ఆవులను యజమానులు తీసుకెళ్లవలసిందిగా సూచిస్తూ,లేనిచో ప్రభుత్వమే ఇతర ప్రాంతాలకు తరలిస్తుందన్నారు. అలాగే చెత్తను శుద్ధి చేసే వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ రాజమండ్రితో పాటు నెల్లూరుకు మంజూరైందన్నారు.నగరంలో గుర్తించిన పాట్ హోల్స్ ను వర్షాలు తగ్గాక ఆధునిక టెక్నాలజీతో పూర్తి చేస్తామన్నారు.నగరంలో 90సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని,ఇంకా అవసరమైన 100సీసీ కెమెరాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సందర్భంగా నెల్లూరు నగరపాలక సంస్థలో టౌన్ ప్లానింగ్ కు సంబంధించి అనుమతి కొరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తుదారులతో నేరుగా సమావేశం నుండే మంత్రి మాట్లాడి పరిష్కారానికి కృషి చేశారు. ఈ సమావేశంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి క్లస్టర్-3 ఇంచార్జ్ వెంకటపతిరాజు



**కౌతాళం, నవంబర్ 30(నవభూమి న్యూస్):** మండలంలోని ఎరిగేరి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఉపాధి హామీ, సచివాలయం సిబ్బందితో కలిసి పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి క్లస్టర్-3 ఇంచార్జ్ వెంకటపతి రాజు పాల్గొని మాట్లాడారు. ఒకటో తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే ఉదయం 6 గంటలకే పింఛన్ దారులకు ఇంటి దగ్గరికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అవ్వ తాతలు పింఛన్ దారులు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎరిగేరి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బసవరాజు ,కురువ బసన్న, గబుగ రామేష్, ఉప్పర వీరేష్, గడిగే రమేష్, ఏసీ వీరేష్, డేవిడ్, స్వామిదాసు, గబగ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చీడికాడ మండలం జనసేన అధ్యక్షునిగా సన్యాసి నాయుడు



**మాడుగుల నవంబర్ 30 నవభూమి** మండలం లోని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గా దిబ్బిడి సన్యాసి నాయుడు నియమితులయ్యారు.సన్యాసి నాయుడు నీ మండల అధ్యక్షుని గా నియమిస్తూ పార్టీ మాడుగుల నియోజక వర్గం ఇన్చార్జి రాయపు రెడ్డి కృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం చీడికాడ మండల అధ్యక్షుడు స్థానం ఖాళీ కావడంతో తాత్కాలిక అధ్యక్షుడు గా సన్యాసి నాయుడు ను నియమించినట్లు ఆయన తెలిపారు.అలాగే పార్టీ కోసం కష్ట పడి పని చేసిన ప్రతి నాయకుడు , కార్యకర్తలు తగిన గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు.అలాగే సన్యాసి నాయుడు కూడా కష్టపడి పార్టీ కోసం పని చేసిన వ్యక్తి.అందువల్ల పార్టీ అధిష్ఠానం ఆయన ప్రతిభను గుర్తించి అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

## సమస్యను పరిష్కరించడమే నా లక్ష్యం

**మడకశిర,నవంబర్28,నవభూమి:**మడకశిర పట్టణంలోని 8 వార్డులో గాంధీ బజార్, చావుడి, బోయవీధి, పాతూరు కాలనీల్లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పర్యటించి ప్రజలతో మమేకమై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.తాగు నీరు సక్రమంగా రావడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, పరిశుభ్రత ఉందని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.





### ముందస్తు హెచ్చరికతో రైతులకు సూచించడంతో

# నష్టాన్ని నివారించగలిగాం

◆ జిల్లాలో ఇప్పటికి1.18.559. మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాంలికలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం.నవంబర్ 30.(నవభూమి ప్రతినిధి).** తహసిల్దార్ లు .సివిల్ సప్లై. వ్యవసాయ అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి రైతుల నుంచి ధాన్యం సేకరణ క్షేత్రస్థాయిలోని పరిస్థితులను తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన. మాట్లాడుతూ . బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన తుఫానుగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ జారీ చేసిన ముందస్తు హెచ్చరికలను అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు తెలిపి తగి జాగ్రత్తలు సూచించారు అన్నారు. అప్పటికే కోతలు పూర్తయిన పంటలను త్వరత గతన మిల్లులకు చేరవేయడం జరిగిందని వరి కోతల ప్రభావం గాని ప్రాంతాలలో నాలుగు రోజులు పాటు వాయిదా వేయాలని అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు సూచించడం వలన నష్టాన్ని నివారించగలిగామన్నారు. టార్పిన్లు అవసరమైతే రైతులకు పిఏసీల ద్వారా రాయితీపై అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మహేష్ కుమార్ అధికారుల ఆదేశించారు. ధాన్యం సేకరణ విషయంలో క్షేత్రస్థాయిలో రైతులకు ఏమైనా సమస్యలు ఎదురైతే అమలాపురం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్స్8309432487.9441692275. నంబర్ కు ఫోన్ చేస్తే సంబంధిత సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా సర్వేలు చేపడతామన్నారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో2. లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని లక్ష్యాన్ని నిర్దేశించగా ఇప్పటివరకు 1.18.559. మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని కోతలు పూర్తయి 14.417 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు షిఫ్ట్ చేయవలసి ఉందన్నారు ఇప్పటివరకు సేకరించిన ధాన్యాన్ని 252 కోట్ల రూపాయలు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ముందుగా రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను తుఫాను మూలంగా నష్టపోకుండా తగిన చర్యలు ముందుగానే అధికారులు చర్యలు చేపట్టినందుకు అధికారులందరినీ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అభినందించారు.

# అక్కడికి మేం రాం

**నరసాపురం, –నవభూమి:** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నరసాపురం టౌనింగ్ సెక్షన్ ఇంకా దిగజారిపోయింది, కొంత మంది నేతల అండదండలతో నిర్మాణదారులు నిబంధనలన్నీ తుంగలోకి తొక్కి అడ్డగోలుగా భవనాలు కట్టారు. ఇరుకు సందుల్లో పెద్దపెద్ద భవనాలు వెలిశాయి. ఇక అపార్టుమెంట్లు కూడా నిబంధనలు పాటించలేదన్న వాదనలు లేకపో లేదు. ఈ నేపథ్యంలో గడిచిన ఐదేళ్లలో జరిగిన నిర్మాణాలను చూసి ప్రస్తుతం ఎవరూ మునిసిపాల్టీకి వచ్చేందుకు సాహసించడం లేదు. ఫలితంగా ప్రస్తుతం ఒక్కరు మాత్రమే ఈ సెక్షన్‌లో పని చేస్తున్నారు. ఆయన కూడా సూపర్‌వైజర్ కేడర్ అధికారి, ఇక్కడ పరిస్థితుల్ని గమనించిన ఆయన కూడా సెలవుపై వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే ఈ సెక్షన్ అంతా ఖాళీ అవ్వడం ఖాయమన్న వాదనలు లేకపోలేదు.12 కిలోమీటర్ల మేర పట్టణ విస్తరణ పన్నెండు కిలోమీటర్ల మేర పట్టణ పరిధి విస్తరించింది. 31వార్డుల పరిధిలో సుమారు 18 వేల వరకు నివాసాలు ఉన్నాయి. ఏటా భవన నిర్మాణాలకు 140 దరఖాస్తులు వస్తాయి. వీటిలో 125 ?మంది వరకు ఇళ్లు కడతారు. మునిసిపల్ స్థాయికి అనుగుణంగా ఇక్కడ ఇక టీపీవో, ఒక సూపర్‌వైజర్, నలుగురు బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు ఉండాలి. గత ఐదేళ్ళల్లో ఇక్కడ ఈ పోస్టులు ఒక్కసారి కూడా భర్తీ కాలేదు. కీలకమైన టీపీవో వచ్చినా.. ఒకటి రెండేళ్లు మించి ఉండడం లేదు. ఏడాదిక్రితం ఇక్కడికి వచ్చిన టీపీఎస్ రామచంద్రపురానికి బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఈ పోస్టు ఖాళీగా ఉంది. గతంలో కూడా సూపర్‌వైజర్ ఇన్‌చార్జిలే కొనసాగుతూ వచ్చారు. ప్రస్తుతం ఉన్న సూపర్‌వైజర్‌ను కూడా ఒక ప్రజాప్రతినిధి ఒప్పించి తీసుకొచ్చారన్న వాదనలు లేకపోలేదు.అన్నీ ఫిర్యాదులే..పట్టణ పరిధిలో ఇళ్ల నిర్మాణాలకు టౌన్‌ప్లానింగ్ కొన్ని నిబంధనలను నిర్దేశిస్తుంది. దానికి అనుగుణంగా నివాసాలు చేపట్టాలి. ముందుగా ప్లాన్ అనుమతి తీసుకోవాలి. అయితే ఈ పురపాలకంలో తీసుకున్న ప్లాన్‌కు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టరనే వాదనలు ఉన్నాయి. వీటితోపాటు పెట్టిన ప్లాన్, కట్టే నిర్మాణానికి పొంతన ఉండదన్న ఆరోపణలు లేకపోలేదు. సాధారణంగా ఇరుకు రహదార్లలో మూడు నాలుగు అంతస్తులకు అనుమతి ఉండదు. కానీ ఇక్కడ ఇవే ఎక్కువగా కనిపిస్తాయి. ఇక పెద్ద పెద్ద భవనాలు నిర్మించేటప్పుడు కొన్ని నిబంధనలు ఉంటాయి. కచ్చితంగా సెట్ బ్యాక్ ఉండాలి. కానీ ఇక్కడ చాలా ఇళ్లకు ఇది కనిపించదన్న వాదనలు కూడా ఉన్నాయి. ఈ నిబంధనలన్నీ ఇక్కడ పని చేసే అధికారులు ప్రశ్నించకూడదు. ఒకవేళ నిలదీస్తే ఆ ఉద్యోగిపై అన్నిశాఖలకు ఫిర్యాదులు పెడతారు. ఈ కారణంగా గతంలో ఇక్కడ పని చేసిన చాలామంది అధికారులు ఛార్జీ మెమోలు అందుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగానే పోస్టింగ్‌లో ఇచ్చే డైరెక్టర్ కార్యాలయంలోనే నరసాపురం మునిసిపాల్టీ అంటేనే రాష్ట్రవ్యాప్తంగా ఓ ముద్రపడి పోయిందన్న వాదనలు ఆ ఉద్యోగుల నుంచి వినిపిస్తున్నాయి. అందుకే ఇక్కడ పని చేసేందుకు ఎవరూ రావడం లేదని చెబతుంటారు.



# గుంతలు పూడ్చివేత పనులు చేపట్టిన నాయకులు



**కౌతాళం, నవంబర్30(నవభూమి న్యూస్):** కౌతాళంలోని బస్టాండ్ ప్రాంగణంలో మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి, గ్రామ పంచాయతీ సహకారంతో ఆర్టీసీ బస్టాండ్ ముందు గుంతలుగా ఉన్న ప్రాంగణంను చదును చేసి గరుసు వేసి పూడ్చే పనులు శనివారం చేపట్టారు. అలాగే కస్తూరిబాయీ గాంధీ బాలికల హాస్టల్ నుండి హై స్కూల్ వరకు వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించి రాకపోకలు అంతరాయం కలిగించడంతో సర్పంచ్ దృష్టికి రావడంతో జేసిబి ద్వారా కాలువల ఇరువైపుల పూడిక తీయించారు. ఈ పనులను సర్పంచ్ యస్.పాల్ దినకర్ , వైస్ ఎంపిపి బుజ్జీ స్వామి, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య,మాజీ చైర్మన్ వడ్డే రామన్న, మాజీ సర్పంచ్ అవతారం, నాయకులు సత్యప్ప స్వామి, ఉమాపతి, సమ్మద్,వార్డ్ మెంబర్ రామకృష్ణ, వెంకట రామ రాజు, మసాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లెల్సీ కాలువకు నీటి నిలుపుదల లేకుండా చూడండి




**కౌతాళం, నవంబర్ 30(నవభూమి న్యూస్) :** మండలంలో ఎల్లెల్సీ కాలువ కింద పంటలను సాగుచేశామని, బోర్డు అధికారులు కాలువకు నీటి నిలుపుదల లేకుండా చర్యలు తీసుకోవాలని రైతులు ఉప్పరహాల్ ఏకంరెడ్డి, సర్పంచ్ పాలిదినకర్, అవతారం, చిన్న లింగన్న, బంటకుంట గోపాల్ రెడ్డి, గోవిందప్ప, హనుమంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ ని కలిసి సమస్యను విన్నవించారు. తాము సాగుచేసిన మిరప, జొన్న పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, కాలువకు నీరు నిలుపుదల లేకుండా చూడాలని కోరారు.

# మాడుగుల మండలంలో చురుకుగా పెన్షన్ల పంపిణీ

**మాడుగుల నవంబర్ 30 నవభూమి** మాడుగుల : మండలం లోని 11,649 మందికి పెన్షన్ పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ కొంకీ అప్పారావు తెలిపారు.మండలం లోని సత్యవరం , ఒమ్మలి , ఒమ్మలి జగన్నాథ పురం గ్రామాల్లో జరుగుతున్న పెన్షన్ పంపిణీ నీ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేసినట్లు ఆయన అన్నారు.అలాగే ఈ పెన్షన్ కార్యక్రమం దాదాపు పూర్తి అయినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచులు , గ్రామ పంచాయతీ కార్యదర్శి లు సచివాలయం సిబ్బంది , కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పెన్షన్ పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

## రైవాడ జలాశయాన్ని రైతులకు అంకితం చేస్తా.ఎమ్మెల్యే బండారు



**మాడుగుల నవంబర్ 30 నవభూమి** మండలం లోని పెన్షన్ కార్యక్రమం చురుకు గా సాగింది.మండలంలోని ఏ.కొత్తపల్లి పంచాయితీ శివారు సంజీవ పురం గ్రామం లో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఎన్టీఆర్ భరోసా ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అలాగే రైవాడ జలాశయాన్ని రైతులకు అంకితం చేస్తానని చెప్పారు.ప్రపంచ బ్యాంక్ ద్వారా 336 కోట్ల తో జలాశయం ఆధునీకరణ పనులు చేపట్టి , 21 వేల ఎకరాలకు సాగు నీటిని అందించేందుకు పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే 10 గేట్లు ఉన్న దాన్ని 11 గేట్లు చేసి , 1,65,000 క్యూ సెక్కుల నీటిని శారద నదిలోకి విడుదల చేసి సామర్థ్యాన్ని రూపొందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కొప్పు వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీ.వీ.జి కుమార్ ప్రభుత్వ అధికారులు మండల కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకిలో తండ్రిని చంపిన కొడుకు అరెస్టు: సిఐ కృష్ణయ్య

**అద్దంకి, నవంబర్ 30 (నవభూమి)** అద్దంకి పట్టణంలో భాగ్యనగర్ నందు ఈనెల 27వ తేదీన తండ్రి ముప్పరాజు వెంకటేశ్వర్లు చంపిన కొడుకు ముప్పరాజు సుబ్బరాజును శనివారం అరెస్టు చేసినట్లు సీఐ కృష్ణయ్య మీడియా సమావేశం ద్వారా తెలియచేశారు. సుబ్బరాజు మద్యానికి బానిసై మద్యానికి డబ్బులు ఇవ్వలేదని తండ్రిని చంపినట్లు సిఐ చెప్పారు. నిందితుడి తండ్రి కి 20 సంవత్సరాల క్రితం భార్య చనిపోయిందని అప్పటినుంచి వారిద్దరూ ఒకే ఇంట్లో నివాసం సిఐ కృష్ణయ్య తెలియజేశారు. మృతుడు లారీ డ్రైవర్ గా పనిచేస్తూ ఉంటాడని ఈ క్రమంలో అనారోగ్యంతో అతను ఇంటికే పరిమితమైనట్లు సీఐ పేర్కొన్నారు. అయితే ఆర్థిక భారం దృష్ట్యా తమ సొంత గ్రామమైన కసాపురంలో ఉన్న స్థలాన్ని అమ్మి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో మద్యానికి బానిసైన కొడుకు సుబ్బరాజు మద్యానికి డబ్బులు ఇవ్వాలని తండ్రిని కొట్టడంతో అతనికి రక్తస్రావమై చనిపోయినట్లు కృష్ణయ్య తెలియజేశారు. తండ్రి చనిపోవడంతోటే నిందితుడు పరారైనట్లు చెప్పారు. అతని కోసం గాలించి కలవకూరు వద్ద పట్టుకున్నట్లు సీఐ కృష్ణయ్య తెలిపారు. అరెస్టు చేసి కోర్టుకు పంపుతున్నట్లు చెప్పారు.



# అద్దంకిలో అక్రమ మద్యం అమ్మకాలపై కొరడా



**అద్దంకి, నవంబర్ 30 (నవభూమి)** అద్దంకి పట్టణంలోని బలిజ పాలెం, ఇందిరా నగర్ లకు చెందిన కోటపాటి వెంకటరమణ, షేక్ తంగిరాల సాహెబ్ లు శనివారం అక్రమంగా మద్యం సీసాలు అమ్ముతున్నారని సమాచారంతో ఎక్సైజ్ మరియు బాపట్ల స్క్వాడ్ పోలీసులు దాడి చేసి వారి వద్ద నుంచి 22 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు సిఐ భవాని చెప్పారు. వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. బెల్ట్ షాపులపై ప్రత్యేకంగా నిఘా ఉంచినట్లు సీఐ భవాని చెప్పారు.

# పెన్షన్లు పంపిణీ ప్రక్రియను పరిశీలించిన ఎండిఓ రాజ్యలక్ష్మి



**కొరిసపాడు, నవంబర్ 30 (నవభూమి)** కొరిశపాడు మండలం రాచపూడి, రావినూతల, కుర్రవాని పాలెం గ్రామాలలో శనివారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రాజ్యలక్ష్మి పాల్గొని పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. లబ్ధిదారులకు ఆమె స్వయంగా నాలుగు వేల రూపాయల పెన్షన్ నగదును అందజేశారు. మొదటిరోజు నూరు శాతం పెన్షన్లు పంపిణీ ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో చెప్పారు. అనివార్య కారణాలవల్ల పెన్షన్ నగదు తీసుకొని వారికి వచ్చే నెలలో రెండు నెలలు కలిపి పెన్షన్ ఇస్తామని రాజ్యలక్ష్మి తెలియజేశారు.

# 8 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు

**మాడుగుల నవంబర్ 30 నవభూమి** గ్రామంలో మాడుగుల కో ఆప్షన్ మెంబర్ గ్రాంట్ 8 లక్షల రూపాయల తో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కో ఆప్షన్ మెంబర్ షేక్ ఉన్నిషా శుక్రవారం అన్నారు. గ్రామం లో షాది ఖానా అభివృద్ధికి 6.50 లక్షలు , అలాగే స్థానిక శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ఉన్న రావి చెట్టు కు 1.50 లక్షల రూపాయల తో అభివృద్ధి పనులు చేపడు తున్నట్లు ఆమె తెలిపారు. రావి చెట్టు చుట్టూ టైల్స్ , స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు.



